# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గుడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 17- సెప్టెంబర్ - 2024 |సంపుటి : 16| సంచిక : 48| పేజీలు 08 |వెల : 6/-


## విద్యా వ్యవస్థ పతనం

**సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి దుర్భరం**


**సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్ రావు లేఖ**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ అగ్ర నాయకుడు తన్నీరు హరీషరావు సోమవారం బహిరంగ లేఖ రాశారు. వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. "మీ 9నెలల పాలనలో విద్యావ్యవస్థ పతనానికి చేరుకొంది. సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి దుర్భరంగా మారింది. కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండు చేస్తూ విద్యార్థులు రోడ్డెక్కి నిరసన తెలపాల్సి వస్తోంది. ఈ విద్యాసంవత్సరంలో ఇప్పటివరకు 715 మందికిపైగా విద్యార్థులు ఆస్పత్రుల పాలు కాగా, 40పైగా మంది ప్రాణాలు కోల్పోయారు. టీచర్లు లేక కొన్నిచోట్ల బడులు మూతబడితే.. మరోవైపు ప్రభుత్వ బడులమీద విశ్వాసం సన్నగిల్లి డ్రాపౌట్స్ సంఖ్య పెరుగుతోంది. ఒక్క విద్యార్థి కూడా లేని పాఠశాలలు 1864 ఉంటే, 30మంది లోపు విద్యార్థులున్న పాఠశాలలు 9,447ఉన్నాయి. మీ ప్రభుత్వ లెక్కలే ఈ వాస్తవాలు చెబుతున్నాయి. ఈ విద్యాసంవత్సరంలో మూతబడిన 1900 పాఠశాలలను తిరిగి ప్రారంభించాలి. ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న సంక్షేమ హాస్టళ్ల అవుట్ సోర్సింగ్ టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే ఇవ్వాలి. పది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వసతి గృహాల అద్దెలు చెల్లించాలి. ఈ ఏడాది ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు గురుకుల పాఠశాల విద్యార్థులకు రావాల్సిన రూ. 62 (కాస్మోటిక్ రూ.50, హెయిర్ కటింగ్ రూ.12) ఇప్పటి వరకు అందలేదు. కాలేజీ హాస్టళ్లలోని విద్యార్థులకు ప్రతినెల అందాల్సిన రూ.500 పాకెట్‌మనీ ఇవ్వలేదు. ఎస్సీ గురుకుల విద్యార్థులకు నాలుగు జతల స్కూల్ యూనిఫామ్‌లు అందలేదు. వసతి గృహాల నిర్వహణకు ప్రతినెలా ఇచ్చే రూ.10వేలు వెంటనే విడుదల చేయాలి" అని హరీషరావు కోరారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న మరికొన్ని సమస్యలను ఆయన ఈ లేఖలో ప్రస్తావించారు.



## రేషన్‌కార్డులకు అక్టోబర్‌లో దరఖాస్తులు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అక్టోబర్‌లో రేషన్ కార్డుల ప్రక్రియను ప్రా రంభించాలని నిర్ణయించిం ది. రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డు నిత్యావసర సరకులకు, హెల్త్ కార్డు ఆరోగ్యానికి ఉపయోగపడేలా విడివిడిగా అందజేయబోతున్నామని పౌర సరఫరా ల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించా రు. హైదరాబాద్ ఎర్రమంజిల్ జలసౌధలో సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన కొత్త రేషన్ కార్డులు, హె ల్త్ కార్డుల జారీపై మంత్రివర్గ ఉపసంఘం నాలుగవ స మావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసంఘం స భ్యులుగా ఉన్నా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎమ్మె ల్సీ తీన్మార్ మల్లన్న, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ ఎస్ చౌహాన్, సంయుక్త సంచాలకులు ప్రియాంక ఆల, ఇ తర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉ న్న దరఖాస్తుల సంఖ్య, కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కా ర్డుల పంపిణీ, ఇతర మార్గదర్శకాలపై విస్తృతంగా చర్చించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీపై విధి విధానాలు, ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, నిబంధనలు, ఏ విధంగా సా ఫీగా ముందుకు వెళ్లాలన్న అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. కొత్త రేషన్ కార్డులకు సంబంధించి అక్టోబర్ మాసంలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రకటించారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించి తుది పక్రియ, ఖరారు ఈ నెలాఖరులో పూర్తి చేస్తామని చెప్పారు. ప్రస్తుతం రా ష్ట్రంలో 89.96 లక్షల రేషన్ కార్డులు ఉండగా, లబ్ధిదారులు 2 కోట్ల 81 లక్షల 70 వేల మంది ఉన్నారని వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికీ రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ భరోసా ఇ చ్చారు.ఈ నెల 21న మరో సారి మంత్రివర్గ ఉపసంఘం సమావేశం కానుందని తెలిపారు. రేషన్ కార్డులు పొం దేందుకు అర్హతలు వార్షిక ఆదాయం గ్రామాల్లో రూ.1. 50లక్షలు , పట్టణాల్లో రూ.2లక్షలు లోపు

మిగతా 7లో..

## ఫాంహౌస్‌లలో జిల్లేళ్లు మొలిపిస్తా

**దేశంలో విప్లవాత్మక సంస్కరణలకు ఆద్యుడు రాజీవ్‌గాంధీ**

**మాజీ ప్రధాని విగ్రహావిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి**

**చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



దేశ సమగ్రత కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసిందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నెహ్రూ చరిత్ర తెలియని వారు ఆ కుటుంబం గురించి తప్పుగా మాట్లాడు తున్నారని చెప్పారు. త్యాగం అంటే.. దేశం కోసం ప్రాణాలు త్యజించటం, అవకాశం వచ్చినా వదులుకుని మేధావులను ప్రధానమంత్రిని చేయటం అని సీఎం అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కుటుంబ సభ్యులకు పదవులివ్వటం, కోట్లు సంపాదించటం త్యాగమెలా అవుతుందని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం ముందు ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ కాంస్య విగ్రహాన్ని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఎం మాట్లాడారు. రాజకీయాలు మాట్లాడేందుకు వేదిక కాకున్నా.. కొంత మందికి త్యాగం అంటే ఏమిటో చెప్పాల్సిన అవసరముం దన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ తీవ్ర స్థాయిలో స్పందించారు. గడీల్లో గడ్డిమొలిపిస్తామని తెలంగాణ సాయుధ పోరాట సమయం లో చాకలి ఐలమ్మ అన్న మాటలను గుర్తు చేస్తూ .. ఫామ్‌హౌస్‌ల్లో జిల్లేళ్లు మొలిపించే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించబోరని హెచ్చరించారు. పదేండ్లు అధికారంలో ఉండి వేల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, శత్రు దుర్భేధ్యమైన ప్రగతి భవన్, సచివాలయం, లక్షల కోట్లతో మేడిగడ్డ కట్టిన కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. డిసెంబర్ తొమ్మిదిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసే జిమ్మేదారి తనదేనని సీఎం చెప్పారు. నీడనిచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే చివరి చూపునకు కూడా పోని దుర్మార్గుడు కేసీఆర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు యూనివర్సిటీకి త్వరలోనే సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడతామన్నారు. గ్రామాల్లో గడబిడ చేసేందుకు మిడతల దండు వస్తోందనీ, వాటిని పొలిమేరలు దాటించి తరిమి కొట్టేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గాడిదలకు, సన్నాసులకు గాంధీల చరిత్ర ఏం తెలుసని సీఎం చమత్కరించారు. స్వాతంత్రోద్యమ సమయంలో నెహ్రూ పదేండ్లు జైలు జీవితం గడిపారని చెప్పారు. దేశ తొలి ప్రధానిగా 563 సంస్థానాలను ఆయన దేశంలో విలీనం చేశారని గుర్తు చేశారు. తొలినాళ్లలో విద్యా, సాగునీటి రంగానికి ప్రాధాన్యతనిచ్చి ఉన్నత విద్యా సంస్థలు, సాగునీటి ప్రాజెక్టులు నెలకొల్పారని చెప్పారు. తెలుగు రైతులకు సాగునీరందిస్తున్న నాగార్జున సాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులు నెహ్రూ హయాంలో కట్టినవేనని సీఎం గుర్తు చేశారు. ఇందిరాగాంధీ కాలంలో తీసుకొచ్చిన రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయాకరణ, సీలింగ్ యాక్ట్ వల్ల దేశంలో కోట్లాది మంది పేదలకు మేలు జరిగిందన్నారు. రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై పేదలకు హక్కులు కల్పించామని చెప్పారు. 18 ఏండ్లకే ఓటు హక్కు, స్థానిక సంస్థలకు నేరుగా నిధులు, మహిళా రిజర్వేషన్లు రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడే సాధ్యమయ్యాయని వివరించారు. ఆయన దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేయకుంటే కేటీఆర్ అమెరికా పోయి చదివేటోడు కాదనీ, గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునేటోడని విమర్శించారు. మంత్రి కోమట్‌రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ త్యాగాల కుటుంబం గురించి మాట్లాడే హక్కు దోపిడీ కుటుంబానికి లేదన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ స్ఫూర్తితో పరిపాలన చేయాలనే ఉద్దేశంతో ఆయన విగ్రహాన్ని సచివాలయం ముందు సీఎం నెలకొల్పారని అన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహ రూపశిల్పి రమణా రెడ్డిని ఈ సందర్భంగా సీఎం, మంత్రులు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి దీప్‌దాస్ మున్షి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, డి శ్రీధర్‌బాబు, సీతక్క, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు కేకే, వేంనరేందర్‌రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వం తాకట్టు

**అధికారంలోకి రాగానే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీభవన్‌కు తరలిస్తాం.**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టటంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ సిఎం రేవంత్ రెడ్డి చర్యకు నిరసనగా మంగళవారం(సెప్టెంబర్ 17) రాష్ట్రంలో ని అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలభిషేకాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యను ఎక్కడికక్కడ పార్టీ శ్రేణులతో సహా తెలంగాణ వాదులంతా వ్యతిరేకిస్తూ నిరసన తెలుపాలని కోరారు. తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటమేమి అంటూ మొత్తం తెలంగాణ సమాజమంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వెంటనే రేవంత్ రెడ్డి తాను చేసిన తప్పును సరిదిద్దుకోవాలని సూచించారు. లేదంటే కచ్చితంగా తెలంగాణ ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టుకోవాలనుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కానీ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని కెటిఆర్ చెప్పారు. తెలంగాణ సచివాలయం, అమరజ్యోతి మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని కెసిఆర్ 2023 జులైలోనే ఈ స్థలాన్ని ఎంపిక చేశారని గుర్తు చేశారు. యావత్తు తెలంగాణ సమాజం కూడా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సగర్వంగా గౌరవించుకునేందుకు కెసిఆర్ ఎంపిక చేసిన స్థలానికి ఆమోదముద్ర వేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కుసంస్కారంతో తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తి విగ్రహాన్ని ఆ స్థలంలో ఏర్పాటు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ చర్య ప్రతి తెలంగాణ వ్యక్తి మనసును గాయపర్చేలా ఉందని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని, సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు తరలిస్తామని తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ తల్లి విగ్రహాం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ఢిల్లీకి బానిసత్వం చేస్తారని తాము ముందునుంచే చెప్పామని కెటిఆర్ గుర్తు చేశారు. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కన్నా కూడా కాంగ్రెస్ నాయకులకు స్వప్రయోజనాలే ముఖ్యమైపోయాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమకారులమంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులంతా ఢిల్లీకి గులామ్ లేనని తేలిపోయిందన్నారు. తెలంగాణ ప్రజలా..? ఢిల్లీ బాసులా..? అంటే కాంగ్రెస్ నాయకులంతా ఢిల్లీ బాసులకే జీ హుజూర్ అంటారన్న విషయం మరోసారి స్పష్టమైందని అన్నారు. తెలంగాణ అస్తితత్వంతో పెట్టుకున్న వాళ్లెవరు రాజకీయంగా బతికి బట్టకట్టలేదని ఈ సందర్భంగా కెటిఆర్ హెచ్చరించారు. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రయోజనాల విషయంలో బిఆర్ఎస్ మాత్రమే రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఢిల్లీ బాసుల మెప్పు కోసం కాకుండ .తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ ముందు నిలబడుతుందని పేర్కొన్నారు.



## నేడు గంగ ఒడిలోకి గణపయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గ్రేటర్ హైదరాబాద్‌లో మంగళవారం జరుగనున్న వినాయక నిమజ్జనానికి అధికార యంత్రాంగం సర్వం సిద్ధంచేసింది. ఖైరతాబాద్ గణపతికి ఉ. 6.30గం.లకు ప్రత్యేక పూజలు. మ.1.30 గం.లకు క్రేన్ నంబర్ 4 వద్ద ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం జరుగనుంది. హుస్సేన్‌సాగర్ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాం గం. హైదరాబాద్ నగరంలో పోలీసులు 25వేల మం ది బందోబస్తు ఏర్పాటు చేశారు. సిసి కెమెరాలు ఏర్పా టు చేయడంతో పాటు పలు ప్రాంతాల్లో మౌంటెడ్ కెమెరాలతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది హుస్సేన్‌సాగర్‌లో 25 వేల నుంచి 30 వేల విగ్రహాలు నిమజ్జనమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నా రు. ఖైరతాబాద్ గణేశుడి విగ్రహాన్ని మధ్యాహ్నం 1. 30 గంటలలోపు నిమజ్జనం చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. సాయంత్రం 4 గంటల ప్రాంతం లో బాలాపూర్ వినాయకుడు హుస్సేన్ సాగర్ దగ్గరికి చేరుకునే అవకాశముంది. మహిళల భద్రతకు షీటీమ్స్‌ను రంగంలోకి దించుతున్నారు. హుస్సేన్‌సాగర్ పరిసర ప్రాంతాల్లోనే 12 షీటీమ్స్ పహారా కాయనున్నాయి. మంగళవారం ఉదయం

మిగతా 7లో..

# ఆర్థిక సహాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సయ్యద్ సైదులు ని పరామర్శించి రూ.5000లు ఆర్థిక సహాయం చేసిన మొగిలిపాక అభివృద్ధి ప్రదాత ముద్దసాని కిరణ్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ బిక్షపతి,మాజీ ఎంపీటీసీ రమేష్, మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి,మహేష్, ఖాసీం, మచ్చేందర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత


టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని నాతాళ్ళగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన కౌడే రాగిణి తండ్రి దేవేందర్ ముఖ్యమంత్రి సహాయనిధి కింద వారి కుటుంబానికి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పలుసం బాలరాజు ఆధ్వర్యంలో రూ.20వేల చెక్కు ఆదివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేశం, మాజీ ఎంపిటిసి ఉద్దగిరి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంత నిధులతో గణేష్ మండపాన్ని కట్టిస్తున్న డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో పోతరాజు గుడి దగ్గర గణేష్ మండపాన్ని సొంత నిధులతో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి నిధులు కేటాయించి శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం నిర్వహించినారు. మరియు గ్రామం లోని గణేష్ విగ్రహాల నిమజ్జన ఖర్చుల నిమిత్తం 40000(నాలభై వేయిలు) డి సి సి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, సుంకిశాల పరమేశ్, పోలపాక నరసింహ,దమెర అంజయ్య ,బుర్ర శ్రీ శైలం, వేముల ఎట్టయ్య, శ్రీకర్,ఎర్ర సాయి,మాటూరి సాయి , ఎర్ర శ్రీను, బాసానిశీనివాస్, మరి ముత్యాలు ,మారగోనిశీను ,మఛేంధర్, బి.నిఖిల్, కె.నిఖిల్,చామంత్, మచ్చగిరి, సంపత్,ఉదేష్ , రేవంత్ , అభయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ బజార్ వార్షికోత్సవంలో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ చౌరస్తాలోని రిలయన్స్ స్మార్ట్ బజార్ మొదటి వార్షికోత్సవ మహోత్సవానికి సోమవారం ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ బజార్ ఏర్పాటయి సం వత్సరంలోనే వినియోగదారుల అభిమానాన్ని చూరగొనడంతో పాటు, వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందిస్తూ వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మోసీన్ నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, గుడాల నాగేష్, మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్, నాగుల గామ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా, పిట్ల శ్రీధర్, శివ దయాల్, నార్ల రవీందర్ గుప్తా, స్మార్ట్ బజార్ మేనేజర్ దత్తాత్రి గౌడ్, కొట్టం గంగాధర్, గొల్ల వెంకన్న యాదవ్, దాసరి శ్రీనివాస్ ,రేంజర్ల సాయిలు, బోడ భాస్కర్, ఆఫ్రోజ్, మన్నన్, కమురుద్దీన్, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఘనంగా మిలన్ నబి పండుగ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంతో పాటు పరిధిలోని అన్ని మండలాలలో గ్రామాలలో సోమవారం మైనార్టీ సోదరులు ఘనంగా మిలన్ నబి పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. మైనార్టీ సోదరుల కుల గురువు మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని మిలన్ నబి వేడుకలు నిర్వహించుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలు సంగమేశ్వర్ కాలనీ మజీద్ నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా నెక్ బి దర్గా వరకు శోభ యాత్ర నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, యువకులు, పిల్లలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా లంబోదరుడికి వీడ్కోలు.. చిన్నారుల నృత్యాలు..

## మహిళల కోలాటాల మధ్య.. గంగమ్మ ఒడిలోకి చేరిన గణనాథుడు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పార్వతీ పరమేశ్వరుని వదిలి భూలోకానికి వచ్చిన ఆ లంబోదరుడికి నవరాత్రులు ఘనంగా పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, భజనలు, కీర్తనలతో పల్లె నుంచి పట్నం వరకు అంగరంగ వైభవంగా పూజలు అందుకున్న లంబోదరునికి సోమవారం డీజే పాటలు మధ్య చిన్నారులు, యువకులు, మహిళల, నృత్యాలు కోలాటాల మధ్య ఆలంబోదరునికి వెళ్లిరా నాయనా.... మళ్లీ వచ్చే సంవత్సరం మళ్లీ రా... అంటూ వీడిపోలు పలుకుతూ గంగమ్మ ఒడిలోకి చేర్చారు. ఉదయం నుంచి వాహనాలను అందంగా తీర్చిదిద్ది, ఆ వాహనాలలో గణనాథుని కూర్చోబెట్టి, ప్రధాన వీధుల గుండా



శోభాయాత్ర నిర్వహించారు. గణపతి బప్పా మోరియా అంటూ ఆ గణనాథునికి నేత్రపర్వంగా గ్రామాలలో, పట్టణాలలో, శోభయాత్ర నిర్వహించారు. అడుగడుగు నా ఆ గణనాథునికి మహిళలు మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మళ్లీ రావయ్యా గణనాథా అంటూ వేడుకుంటూ నవరాత్రులు పూజలు అందుకున్న ఆ గణనాథునికి గంగమ్మ ఒడిలోకి చేర్చారు. బాన్సువాడ డివిజన్ కేంద్రంతో పాటు పరిధిలోని అన్ని మండలాలలో, గ్రామాలలో, వీధి వీధి, వాడ వాడ, గణపయ్యకు నవరాత్రులు పూజలు చేసి స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన బంధ బస్తు మధ్య పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల నిర్వాహకులు యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

# 17ను తెలంగాణ విద్రోహదినంగా గుర్తించాలని పిడిఎస్‌యు(ఎస్)గా డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రగతి శీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం స్టూడెంట్ పిడిఎస్‌యు (ఎస్) బాన్స్ వాడ పట్టణ కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్‌యు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ను తెలంగాణ విద్రోహదినం గా గుర్తించాలని, భూమి, భుక్తి, విముక్తి కోసం ఏడున్నర దాశబ్దాల క్రితం తెలంగాణ ప్రజలు విజయ భావుట ఎగరావేయడం జరిగింది.అప్పటి నుండి ప్రారంభమైన ఉద్యమం ఫ్యూడల్ నిజం రాజ్యాన్ని కూల్చి, మెరుగైన సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో, సాయుధ పోరాటం ను రూపొందించి, భూస్వాముల నుండి 10 లక్షల ఎకరాల భూమిని ప్రజలు ప్రజా సంఘాలు స్వాధీనం చేసుకొని గ్రామభివృద్ధి కమిటీల ద్వారా గ్రామ సదస్సు లల్లో పేద ప్రజలకు భూములను పంచడంజరిగింది.కమ్యూనిస్టులు, ప్రజలు కలిసి చేసిన పోరాటాల ద్వారానే నిజం పాలనను అంతమోదించడం జరిగింది. కాబ్బటి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్నటువంటి జవహర్ లాల్ నెహ్రూ నిజం నావబులు అర్ధరాత్రి చర్చలు జరుపుకొని కుమ్మకై, తెలంగాణ లో ఆనాటి ప్రధాని నెహ్రూ తన సైన్యలను వేల మందిని దింపి వందలది మంది ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు.దీనివల్ల ప్రజలు సాగు కోసం సాధించుకున్న భూమి వారి చేతుల్లో లేకుండా పోయాయి. కాబట్టి ఇది ముమ్మాటికీ తెలంగాణ కు విద్రోహదినం గానే



ప్రభుత్వం ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు (ఎస్ ) జిల్లా నాయకులు జి. లింగం, చరణ్, సాయినాథ్, శివకుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మండలి ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట

టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం



వినాయక చవితి సందర్భంగా తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథుడు ఆదివారం నాడు నిమజ్జనానికి బయలుదేరాడు . ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆర్యవైశ్య మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడిని శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా సభ్యులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ఎంతగానో అలరించాయి. అనంతరం విఘ్నేశ్వరుని వద్ద తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న మహా లడ్డు ప్రసాదాన్ని వేలం పాట వేశారు. హెూరా హెూరీగా సాగిన వేలం పాటలో పిట్లం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఉప్పు కిష్టయ్య స్వామి వారి లడ్డు మహాప్రసాదాన్ని రూ.1, 11,111లకు దక్కించుకున్నాడు . స్వామి వారి వద్ద చివరి రోజు సేపు ప్రసాదాన్ని వాసు ( ధనలక్ష్మి ప్రింటింగ్ ప్రెస్ ) దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య గణేష్ మండలి సభ్యులు , ఆర్యవైశ్య మండలి సభ్యులు పాల్గొన్నారు .

# మాల యువజన గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో సోమవారం మాల యువజన సంగం వారు గణేష్ మహారాజ్ కి 9 రోజు లు నిత్యపూజలు జరిపి బోర్లం గ్రామస్తులకు మహా అన్న ప్రసాద మహోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం లో మాల సంగం అధ్యక్షులు బేగరి కొత్తపల్లి సాయిలు, మాల సంగం పెద్దలు బేగరి డాక్టర్ సాయిలు, మద్దెల చెర్వు గంగారాం, మన్నె చిన్న సాయిలు, బేగరి వెంకట రత్నం, మన్నె రమేష్, మన్నె నాగభూషణం, మన్నె విట్టల్, పోతురాజు సాయిలు, మాల గణేష్ మండలి యువజన సంగం అధ్యక్షులు మన్నె శివ కుమార్, బేగరి నాగరాజు,మన్నె సంగమేశ్వర్, అనిష్ ,మన్నె శ్రావణ్, పోతురాజు వెంకటేష్, చింటు, తదితరులు, పాల్గొన్నారు.

# హిందూ, ముస్లింలు ఐక్యంగా సాగించిన సమరమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం







టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

భూస్వామ్య, రాచరిక బానిసత్వంపై తిరగబడి, భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిందే వీరోచిత తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటమని సిపిఐ ఎంఎల్ మాసులైన ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య అన్నారు . సోమవారం చింతకాని మండలం పొద్దుటూరులో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన వీరుల వారసత్వాన్ని కొనసాగించుతామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో నివాళి సభను, బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. పార్టీ డివిజన్ కార్యదర్శి అర్జున్ రావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య ప్రసంగించారు. మట్టి మనుషుల పోరాటం అదన్నారు . వెట్టి మనుషుల ఆరాటం అదన్నారు . దొరల గడీల బానిసత్వంపై ఎక్కుపెట్టిన పోరాటం అది. నైజాం రజాకారు మూకల జమీందారీ ఆగడాలపై సాగించిన సమరం అదన్నారు . నైజాం ప్రభువు, భూస్వాముల, జమీందారుల రక్షకుడన్నారు . జమీందారులు వేల, లక్షల ఎకరాల కబ్జాదారులన్నారు . గ్రామీణ ప్రాంతాన్ని, రైతాంగాన్నీ తమ గుప్పిట పట్టుకొని ఆధిపత్యం చూయించారన్నారు . ఫ్యూడల్ రాచరికపు పడగ నీడలో ప్రజలు నరకం అనుభవించేవారన్నరు . ఫ్యూడలిజం (భూస్వామ్య విధానం) పై జరిగిన తిరుగుబాటే అదన్నారు . వారికి అండగా వున్న నైజాం రాచరికంపై సాగించిన సమరబావుటే తెలంగాణా పోరాటమన్నారు . ఆ వీరోచిత పోరాటం నైజాం రజాకారులకు వ్యతిరేకంగా, జమీందారీ విధానానికి వ్యతిరేకంగా సాగి, 3000 గ్రామాల్ని బానిసత్వం నుంచి విముక్తి చేసిందన్నారు . ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిపెట్టిందన్నారు . వెట్టి చాకిరీని రద్దు చేసిందన్నారు . కౌలు రైతులకు హక్కులు కల్పించిందన్నారు . గ్రామాలలో భూస్వామ్య దురహంకారపు కోరలు విరిచి స్వేచ్ఛా వాయువులు అందించిందన్నారు . నిజాం రజాకారులనూ, పోలీసుల దౌర్జన్యాన్నీ, నెహ్రూ, పటేల్ మిలటరీ నరహంతకత్వాన్నీ ఎదుర్కొంటూ సాగిందన్నారు . వీర తెలంగాణ సాయుధ పోరాటంలో 4000 మంది అమరులయ్యారన్నారు . వేలాది మంది కాన్సన్ ట్రేషన్ క్యాంపులలో చిత్ర హింసలకు గురయ్యారన్నారు . మహిళలు ఎన్నో అత్యాచారాలకూ, అవమానాలకూ గురయ్యారన్నారు . అయినా పోరాటం ప్రజలను వీరులను చేసిందన్నారు . దొరా నీ కాల్మొక్తా, నీ బాంచెన్ అన్న బడుగుజీవి, గడీల ఉక్కు చట్రాలను ధీరత్వంతో బద్దలుకొట్టాడన్నారు . ఆ పోరాటం చారిత్రాత్మకమైనది. వీరోచితమైనదన్నారు . 1946 నుంచి 51 వరకు సాయుధ సమరంగా సాగిందన్నారు . గెరిల్లాయోధుల త్యాగాలతో, కమ్యూనిస్టు వీరుల రక్తంతో తెలంగాణా నేల పులకించిందన్నారు . పరవళ్ళు తొక్కిందన్నారు. అనన్య త్యాగాలు చేసిందన్నారు .ఈ పోరాటంలో భూమి కోసం పోరాడి అమరుడుగా తొలి భాగంలో నిలిచిన వాడే బందగి, పేద ముస్లిం రైతు, 1946లో తెలంగాణా సాయుధ పోరాటం ఆరంభం కావడానికి తొలి అమరత్వం పొందిన వాడు దొడ్డి కొమరయ్య, విసునూరి దేశ్ ముఖ్ కాల్పుల్లో అమరుడైనాడన్నారు . భూమి కోసం బలమ్మ కొడవలి పట్టి పోరాడింది. భీమిరెడ్డి, ఆరుట్ల దంపతులు, నల్ల నర్సింహులు, గంగవరపు శ్రీనివాసరావు, వక్కంతుల సూర్యం తదితరులున్నారు. 4 వేల మంది అమరులు, లక్షల మంది పోరాట వీరులు పోరాటంలో ప్రాణాలర్పించారన్నారు. భూమికోసం పుత్తి కోసం దేశ విజ్ఞప్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని చెప్పి అందులో ప్రజలు విరివిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జున్ రావు, డివిజన్ నాయకులు ఎలదండి బాబు, తడకమళ్ళ సీతారాములు,బండారు భద్రయ్య,ఎస్ కె జానీ,నునావత్ శ్రీను,ఆకుల వెంకన్న సైదా, బద్రి,కె వెనుబాబు, చావా వీరభద్రం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
17-09-2024


## ఇందూరు యువత ఆధ్వర్యంలో సేవా గణపతి నిమజ్జన శోభాయాత్ర



**భక్తిశ్రద్ధలతో బాసరలో వినాయకుడి నిమజ్జనం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ఇందూరు యువత సేవా సంస్థ కార్యాలయంలో సేవా గణపతిని నెలకోల్పుకోని సేవా గణపతి ఉత్సవ కమిటీ నిర్వహణలో 9వరోజుల పాటు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో సేవా గణపతిని బాసరలో వినాయకున్ని నిమజ్జనం చేశారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మధుసూరి సాయిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ బృందం, తదితరులు పాల్గోన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్ష కార్యదర్శులుగా రాజు, భూపేందర్ గౌరవాధ్యక్షునిగా అష్రఫ్ అలీ ఏకగ్రీవ ఎన్నిక**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని మధ్యాహ్నం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో సర్వ శిక్ష అభియాన్ సర్వేసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో అన్ని పదవులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షునిగా అశ్రఫ్ అలీ, జిల్లా అధ్యక్షునిగా కే. రాజు (సీఆర్పీ జడ్పిహెచ్ఎస్ ఐలాపూర్), జిల్లా ప్రధాన కార్యదర్శిగా కే. భూపేందర్ (సి సి ఓ కోటగిరి), వర్కింగ్ ప్రెసిడెంట్ గా డి. విజయ్ (సి అర్ పి బోధన్), కోశాధికారిగా సి. హెచ్. ప్రసాద్ (ఎంఐఎస్ కోఆర్డినేటర్ డిచ్పల్లి), మహిళా అధ్యక్షురాలుగా గంగామణి (స్పెషల్ ఆఫీసర్ కేజీబీవీ కమ్మర్పల్లి), మహిళ కార్యదర్శులుగా స్వప్న పిజిసిఆర్టి (కేజీబీవీ బోధన్), కే. హేమలత (అకౌంటెంట్ కేజీబీవీ నవీపేట్), మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎం. సుజాత (అకౌంటెంట్ కేజీబీవీ రె%శీ%జల్), స్వర్ణ కుమారి (సి సి ఓ ఎంఆర్సి వర్ని), ముఖ్య సలహాదారుగా కే. ప్రకాష్ (ఐఈఆర్ పి నిజామాబాద్), ప్రచార కార్యదర్శిగా రాజశేఖర్ (ఐఈ ఆర్పి నిజామాబాద్), సాంస్కృతిక కార్యదర్శిగా వై. బాబు (సి ఆర్ పి బోధన్), లింబాద్రి (ఐఈ ఆర్ పి జక్రాన్పల్లి), జిల్లా ఉపాధ్యక్షులుగా రాజు, సాయి కుమార్, అంబదాస్ రావు, రాజన్న, రమేష్, గంగాధర్, జిల్లా కార్యదర్శులుగా ఆర్. నగేష్, అంజయ్య, జలంధర్, రవి, మోహన్, అసోసియేషన్



అధ్యక్షులుగా జాన్ సత్యపాల్, నగేష్ గౌడ్, విద్యాసాగర్, అప్సర్, మోహన్, సుప్రజ, గంగాధర్, దశరథ్, ఈశ్వరి, నిజామాబాద్ డివిజన్ అధ్యక్షునిగా ఎబినేజర్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షునిగా ఈ. బాలరాజు, బోధన్ డివిజన్ అధ్యక్షునిగా యూసుఫ్ అలీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నేడు నాగులవంచ రానున్న ఉపముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

17న మధ్యాహ్నం12:30నిముషాలకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ,జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికార యంత్రాంగం నాగులవంచ వివిసి ఫంక్షన్ హాల్ నందు దళిత బంధు రెండో విడత లబ్ధిదారులకు మంజూరు అయిన పత్రాలను అందజేయనున్నారు.

## రాఘవాపురం గ్రామంలో అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం రాఘవాపురం గ్రామంలో వినాయక నిమజ్జన సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతకాని మండలం ఎస్సై నాగుల్ మీరా, వారి సిబ్బంది , గ్రామ పెద్దలు కొండపర్తి గోవిందరావు, కొల్లి శ్రీనివాసరావు, దొబ్బల వెంగళరావు ,సింగారపు సత్యనారాయణ, మహేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాత్రిళ్ళు కూడా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



రాత్రిళ్ళు కూడా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది. మండలంలో అతిపెద్ద గ్రామ పంచాయతీ అయిన నాగులవంచలో పారిశుధ్య పనులు గ్రామపంచాయతీ కార్యదర్శి చిరంజీవి ఆధ్వర్యంలో ముమ్మరంగా జరుగుతున్నాయి. వర్షాలు రావటంతో గ్రామ పంచాయతీ సిబ్బందికి తీరిక లేని పనులు వచ్చుచున్నవి. దీంతో వాళ్ళు అవసరం ఉన్న రోజు పంచాయతీ సిబ్బంది సమయం దాటినప్పటికీ ఓర్పుతో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు.

## కైతలాపూర్ రాఘవేంద్ర బస్తిలోని గణపయ్యకు ప్రత్యేక పూజలు

**పాల్గొన్న ఇంచార్జి బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కైతలాపూర్ రాఘవేంద్ర బస్తిలోని గణపతిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు , కైలా, గడ్డం శీను, బీమరావు, బీరప్ప, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన అరికేపూడి పృధ్వి గాంధీ..

**సకల విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల సంపదలు కలుగుతాయి..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సకల విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల సంపదలు కలుగుతాయని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కుమారుడు అరికెపూడి పృధ్వీ గాంధీ పేర్కొన్నారు. వివేకానంద నగర్ కాలనీ లో హాస్టల్ నిర్వాకుడు ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపము వద్ద పృధ్వి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం కమిటీ సభ్యులు పృధ్వి గాంధీని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కుమార్, నర్సింగ్ గౌడ్, కొండలరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ శ్రీ నవదుర్గ గణేష్ మండలి వద్ద అన్న ప్రసాద వితరణ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ కాలనీలో శ్రీ నవ దుర్గ గణేష్ మండలి వద్ద సోమవారం మహా అన్నప్రసాద మహోత్సవాన్ని నిర్వహించారు.భక్తులు ఉదయాన్నే గణనాదునికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి,అన్న ప్రసాదాన్ని ఆరాగించారు. ఈ కార్యక్రమంలో న్యూ డబల్ బెడ్ రూమ్ అధ్యక్షుడు కుని సుదర్శన్ గౌడ్,గణేష్ కమిటీ సభ్యులు కిషన్,గణేష్,మహేష్ కుమార్, హనుమాన్లు, రఘు, శ్రీను, రవీందర్ రెడ్డి,తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో దొంగల హల్చల్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ పట్టణంలో దొంగలు హల్చల్ చేశారు. చైతన్య కాలనీలో ఆదివారం రాత్రి ఓ కిరాణా దుకాణం షట్టర్ ధ్వంసం చేసి చూరీకి పాల్పడ్డారు. సుమారు 50 వేల రూపాయల వరకు వస్తువులు ఎత్తికెళ్ళినట్టు బాధితుడు తెలిపాడు. ఇదే కాలనీలోని గణపతి మండపంలో వినాయకుడి మెడలో ఉన్న డబ్బుల దండ ను సైతం ఎత్తుకెళ్లారు. కేసును నమోదు చేసుకొనిదర్యాప్తుచేపడుతున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

## ఉప్పర లింగస్వామి తండ్రి దశదినకర్మ హాజరైన సీఐ



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగ స్వామి తండ్రి దశదినకర్మకు హాజరు అయినా సీఐ మధుసూదన్ , ఎస్ఐ జగన్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేప ప్రవీణ్ రెడ్డి, ముద్ధంగుల నరసింహ, కొన్రెడ్డి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఈద్ మీలాద్ ఉన్ నబీ సందర్బంగా ఎమ్మెల్యే కృష్ణా రావు ప్రత్యేక ప్రార్ధనలు

**ముస్లిం సోదర సోదరీమణులకు మీలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియ జేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఈద్ మీలాద్- ఉన్ నబీ సందర్భంగా, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ తో కలసి కె.పి.హెచ్.బి. డివిజన్, 4 వ ఫేజ్ లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులకు మీలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఐద్వా బాలనగర్ మండల మహాసభ జయప్రదం


టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ మండల మహాసభలు దిల్ కుష్ నగర్ బస్తీ ఐద్వా మండల మహాసభలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద పాల్గొని వారు మాట్లాడుతూ దేశంలో మహిళకు రక్షణ కరువైంది అని ఆవేదన వ్యక్తం చేశారు అడుగు అడుగున అత్యాచారాలు జరుగుతున్నాయి. 6నెలల పాప నుండి 60ఏండ్ల వారికి కూడా 75ఏండ్ల స్వాత్రంత భారత దేశంలో రక్షణ లేదు అని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళలను రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో ముందు కు నడిచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళను గుర్తించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ లను వెంటనే అమలు చెయ్యాలని అన్నారు అనంతరం నూతన కమిటీని ప్రకటించారు.నూతన కమిటీ 9 మంది తో వేశారు. అధ్యక్షురాలు జి.సుగుణ,ప్రధాన కార్యదర్శి ఏ.విజయ,కోశాధికారి వి.కరుణ,ఉపాధ్యక్షురాలు జి.భాగ్యలక్ష్మి, సహాయ కార్యదర్శి రజియా బేగం,కాజాబీ సహాయ కార్యదర్శి, మాధవిలత ఉపాధ్యక్షురాలు,మాబ్ జాన్ సహాయ కార్యదర్శి,రాణీ సహాయ కార్యదర్శి లు ఎన్నికైనారు ఈ కార్యక్రమంలో మండల మహిళ సంఘాల లీడర్ లు పాల్గొన్నారు...

## ఉప్పల లింగస్వామి తండ్రి దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు ఉప్పల లింగస్వామి తండ్రి ఉప్పల పెద్దలు దశదినకర్మకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లింగస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కరెంటోతు శ్రీనివాసు నాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, జిల్లా నాయకులు గుత్త ప్రేమ్చందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుత్త ఉమాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, గ్రామ శాఖ, మండల శాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
17-09-2024
4

## ఓం శివ భక్త బృందం ఆధ్వర్యంలో నెలకొన్న గణపతిని దర్శించుకున్న జీ.బ్రహ్మేంద్ర, తెల్ల హరికృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వినాయక నవరాత్రుల ఉత్సవాలో భాగంగా కూకట్ పల్లి బాగ్ అమీర్ శ్రీ బంగారు మైసమ్మ గుడి దగ్గర ఓం శివ భక్త బృందం వారి బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి తీర్థప్రసాదాలను తీసుకొని అన్న ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగాల సంస్థ రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు జి బ్రహ్మేంద్ర, జాతీయ బీసీ సంక్షేమ సంఘం బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, ముఖ్యఅతిదులు గా పాల్గొనడం జరిగింది, వారితో పాటు బిజెపి నాయకులు సాయి, వినాయక మండపం నిర్వాహకులు కొట్టే వీరేశం, కొట్టే వేణు, కొట్టే మహేష్, రాహుల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, తీర్థ ప్రసాదాలను తీసుకొని, అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని, ఆ విగ్నేశ్వరుని కృపాకటాక్షకాలకు పాత్రులైనారు.

## మద్దిరాలలో లడ్డూ వేలం పాట రూ.8016 పాడి కైవసం చేసుకున్న వల్లపు రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



మద్దిరాల గ్రామంలోని నవరాత్రులు ముగించుకొని లడ్డు వేలంపాటలో వల్లపు రమేష్ యాదవ్ రూ.8016లు కైవసం చేసుకున్నారు. వినాయకుడి కమిటీ సభ్యులు ఆ భగవంతుడి ఆశీస్సులు వల్లపు రమేష్ యాదవ్ కుటుంబ సభ్యులపై గణ నాయకుడి అనుగ్రహం ఉండాలని ఆ కుటుంబానికి మంచి జరగాలని వేడుకున్నారు.ఇందులో పాల్గొన్న వ్యక్తులు కసరబోయిన లింగయ్య, భూతం చలం,గజ్జి యాకన్న, పాశం చంటి, నలమాస సతీష్, ఒరేబాలు ఉమేష్ ,తేజ, శ్రావణ్,మేడుదుల మహేష్, పాక లింగయ్య, మూరగుండ్ల వీరన్న, యాగ స్వామి, సాయి,మనోజ్, వెంకటేష్, ఏసోబు, భాస్కర్, ప్రశాంతు, పండు, వినాయకుడి మరియు శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి శోభాయాత్రను పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ డిఎస్పి రవి

ఏ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బందోబస్తు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతురాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా కేంద్రంలో సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద గణేష్ నిమర్జనం ప్రక్రియ పరిశీలించిన జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ బందోబస్తు పరిశీలించారు. ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా నిమర్జనం ప్రక్రియ జరుగుతున్నది, సిబ్బంది అందరూ అప్రమత్తంగా పని చేస్తున్నారన్నారు. భక్తులు, ఉత్సవ కమిటీలు శోభాయాత్ర సమయంలో నిమర్జనం సమయంలో అప్రమత్తంగా ఉండాలి అని కోరారు. ఎస్పి వెంట అదనపు జానార్ధన్ రెడ్డి, డి.ఎస్.పి. రవి, మున్సిపల్ కమీషనర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, పోలీసు, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## 5 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు మధ్య శాంతియుతంగా గణేష్ నిమజ్జనం

గత సంవత్సరం 16200 గణేష్ విగ్రహాలను రికార్డ్ స్థాయిలో నిమర్జనం చేశాం

ఇప్పటికే జిహెచ్ఎంసి, రాచకొండ ప్రాంతాలలో 15 వేల 400 గణేశ విగ్రహాల నిమజ్జనం శాంతియుతంగా జరిగింది

పోలీసులద్ద నమోదైన విగ్రహాల కన్నా మరెన్నో విగ్రహాలను ప్రతిష్టించడం జరిగింది

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడి



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

అన్ని మతాలు కలిసి సహజీవనం చేస్తున్న భారతదేశం కాబట్టి ప్రేమ భావాలతో అన్ని మతాల వారు కలిసి మెలిసి జీవిస్తునాం. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముస్లిం సోదరులు 16 న నిర్వహించుకునే వారి పవిత్ర పండుగ మిలాదున్నబి పండుగను సైతం తమ కోరిక మేరకు రెండు రోజుల తరువాత నిర్వహించుకునేందుకు వాయిదా వేసుకోవడం హర్షణీయం. అందుకోసం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని మనమందరం స్నేహ సౌభాబృత్వంతో కలిసి మెలిసి నిర్వహించుకోవాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రాచకొండ సిపి సుధీర్ బాబు భువనగిరి రాచకొండ డిసిపి సతీష్ చంద్ర ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది నిమజ్జనం చేసే చెరువులు,కుంటల వద్ద ఏర్పాటుచేసిన ఏర్పాట్లను ఆయన నిశితంగా పరిశీలించారు. అంతేకాక గణేష్ మండపాల వద్ద పోలీస్ ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఆయన నిశితంగా పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా ఏర్పాటు చేసిన నిఘా ఏర్పాట్లను ఆయన భువనగిరి డీసీపీతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలను 5000 మంది పోలీస్ బందోబస్తు మధ్య ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇందుకోసం స్థానిక పోలీస్ లతో పాటు ఇతరేతర ప్రాంతాల ముంది భారీ స్థాయిలో పోలీసులను రప్పించామని సిపి వివరించారు. పోలీస్ అధికారుల వద్ద రిజిస్టర్ చేసుకున్న మండపాల కన్నా అత్యధిక స్థాయిలో గణేష్ మండపాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఏర్పాటు చేసిన ప్రతి గణేష్ మండపాల వద్ద భారీ నిఘా ఉంచామని తెలిపారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ప్రతి గణేష్



మండపాల వద్ద మెటల్ డిటెక్టర్లతో నిత్యం పరిశీలించామని ఆయన వివరించారు.గత సంవత్సరం రాచకొండ ప్రాంతంలో 16 వేల 200 గణేష్ విగ్రహాలను శాంతియుతంగా నిమజ్జనం చేసి రికార్డ్ స్థాపించామని. అదేవిధంగా ఈ సంవత్సరం ఇప్పటికే 15 మేల 400 విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయడం జరిగిందని సిపి సుధీర్ బాబు తెలిపారు. మరో రెండు రోజులలో రికార్డు స్థాయిలో గణేష్ విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని మీరు ఇచ్చారు. అంతేగాక పోలీస్ వద్ద రిజిస్టర్ కానీ అనేక గణేష్ విగ్రహాలను కూడా నిమజ్జనం చేయడం జరుగుతుందని, ప్రతి చెరువు,కుంటల వద్ద పోలీస్ బందోబస్తు తోపాటు ఆర్టీసీ అధికారుల సహాయ సహకారాలను కూడా తీసుకోవడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ తోపాటు వివిధ ప్రాంతాల్లో 17 మరియు 18 తారీకులలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు త్వరితగతిన నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. తదనంతరం ఆఫీసులకు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా భువనగిరి పెద్ద చెరువు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన క్రేన్స్,ఇతరేతర సహాయ కార్యక్రమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.



## అరుణాచలానికి బయలుదేరిన ఆర్టీసీ బస్సు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ నుండి అరుణాచలం క్షేత్రానికి వెళ్లే బస్సుకు బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ పూజ చేసి ప్రారంభించారు. బోధన్-అరుణాచలం టూర్ ప్యాకేజ్‌లో భాగంగా అరుణాచల గిరి ప్రదక్షణ బస్సును సోమవారం పట్టణంలోని బస్ స్టాండ్ లో మధ్యాహ్నం 3 గంటలకు డిపో మేనేజర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణాచల క్షేత్రానికి వెళ్తున్న ప్రయాణికులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్ధనలు

ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఖాజా నగర్ లో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి, ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకకు ముస్తాబైన కలెక్టరేట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించ తలపెట్టిన ప్రజాపాలన దినోత్సవ వేడుకకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) ముస్తాబైంది. మంగళవారం నిర్వహించనున్న ఈ వేడుకల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఉదయం 10 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు. ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు ప్రజాపాలన దినోత్సవ తుది ఏర్పాట్లను సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక, ఆహూతులకు సిటింగ్ ఏర్పాట్లు, తదితర వాటి గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ మేరకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. కలెక్టర్ వెంట అదనపు డీసీపీ కిషన్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, పర్యవేక్షకుడు పవన్ తదితరులు ఉన్నారు.

## కేపిహెచ్‌బి కాలనీలో వీసా ట్రీ కన్సుల్టేన్సీ ఆఫీస్‌ను ప్రారంభించిన శేరి సతీష్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్‌బి కాలనీలో వీసా ట్రీ కన్సుల్టేన్సీ ఆఫీస్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శేరి సతీష్ రెడ్డి కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, కన్సల్టెన్సీ యజమానులు కొత్త కిరణ్ గుప్త, కొత్త అరుణ్ గుప్త వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫణీంద్రకుమార్, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్ , రెమిడి రామకృష్ణారెడ్డి ,శేషగిరి నాయుడు ,అచ్యుత్ రెడ్డి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ పండగ వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా సోమవారం మిలాద్-ఉన్-నబీగా ముస్లింలు జరుపుకున్నారు. ఒక రోజు ముందు రాత్రి నుండి మజీదుల్లో ప్రవక్త చేసిన సేవల గురించి,ఇస్లాం మత స్థాపన గూర్చి మత బోధకులు వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.అలాగే గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.ఈసందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ... ఇస్లాం క్యాలెండర్ ప్రకారం.. మూడో నెల రబీ-అల్-అవ్వల్‌లో పౌర్ణమి ముందురోజు మహ్మద్ ప్రవక్త జన్మించినట్టు భావిస్తారని. విశ్వ ప్రవక్త మహమ్మద్ కేవలం ముస్లింల కోసం కాదని సర్వ కోటి జీవరాశులకు విశ్వానికి ప్రవక్తగా అల్లాహ్ నియమించారని వారు పేర్కొన్నారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.







## అత్యంత భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో ముస్లింలు మిలాద్ ఉన్ నబీ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం ముస్లింల మత గురువు మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని రజా ఈ ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకువ జామున ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల గూండా భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త అడుగు జాడల్లో నడవాలని మత పెద్దలు సూచించారు. ఆయన చూపిన మార్గంలో ప్రయాణిస్తే తిరుగులేని విజయం సాధించవచ్చని అన్నారు. యువత మహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను తెలుసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## శివాజీ గణేష్ మండలి వారి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం మంగల్ పాడ్ గ్రామంలోని శివాజీ గణేష్ మండలి వారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు.ప్రతిరోజు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి గణనాథునికి ప్రత్యేక కుంకుమ అర్చన,హారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు గడ్డం గంగాధర్ తెలిపారు. శివాజీ మండపం వద్ద అన్న దాతలైన శ్రీకాంత్ గౌడ్, శ్వేతలు,భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గడ్డం గంగాధర్ మాట్లాడుతూ... గ్రామంలో గణేష్ శోభయాత్ర నిమజ్జనంతో పాటు నవరాత్రి ఉత్సవాలను ఆనందంగా, సంతోషాల మధ్య జరుపుకుంటామన్నారు. ఎలాంటి అవాంఛనియా సంఘ టనలు జరుగకుండా ఐక్యతతో గణేష్ నిమజ్జన శోభయాత్ర నిర్వహిస్తామని అలాగే పోలీ సులకు సహకరిస్తామని ఆయన తెలిపారు.అంతకు ముందు గణనాథునికి శివాజీ గణేష్ మండలి వద్ద భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శివాజీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గడ్డం గంగాధర్, మహేష్, సాయిలు, మాణిక్యాల సురేష్ గౌడ్,గిరిప్రసాద్,సాయి,సతీష్, మనోజ్, వంశీ, అశోక్, ప్రసాద్,సాయి, వంశీ,గ్రామ పెద్దలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న స్ఫూర్తితో వడ్డెర్లు ఉద్యమించాలి

**వడ్డెర జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న స్ఫూర్తితో వడ్డెర్లు ఉద్యమించాలని వడ్డెర జెఏసి రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లోగల మహనీయుల పార్క్ లో ఒడ్డె ఓబన్న విగ్రహ ప్రతిష్ట స్థలంలో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రోడ్లు, భవనాలు, రైల్వేలు, పంచాయతీ నుంచి పార్లమెంట్ భవనం వరకు వడ్డెర్ల చమట, నెత్తురు ధారపోసి ఆధునిక భారతదేశాన్ని నిర్మించిన శ్రామిక జాతులలోని ముఖ్యమైన వడ్డెర ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని దండి వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే చరిత్రలో పోరాడిన జాతి మాత్రమే అభివృద్ధి సాధించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వడ్డెర జెఏసి జిల్లా కార్యదర్శి బత్తుల శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎత్తరి రాములు, సహాయ కార్యదర్శి ఆర్. నర్సింహులు, సీనియర్ నాయకులు ముద్దం గిరి, నాయకులు జి. శ్రీనివాస్, బి. శ్రీనివాస్, పి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో నేడు పంచాయతీ కార్మికులకు సన్మాన కార్యక్రమం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పీఎం నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా నేడు ఎడపల్లి, జానకంపేట్ గ్రామాలలో గ్రామపంచాయతి పారిశుధ్య కార్మికులకు కందగట్ల రాంచందర్ సహకారంతో ఎడపల్లి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో సన్మానం మరియు బట్టల వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎడపల్లి మండల బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు కోలా ఇంద్రకరణ్ ఓ ప్రకటన విడుదల చేశారు. అలాగే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించు కొని ఎడపల్లి గ్రామంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాలకు బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు దినేష్ కులచారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,బిజెపి బోధన్ నియోజకవర్గ నాయకులుమేడపాటి ప్రకాష్ రెడ్డి,వడ్డీ మోహన్ రెడ్డి హాజరు కానున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# 29న జర్నలిస్టుల ఛలో హైదరాబాద్

**శిల్పకళ వేదికలో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం**

**టీయుడబ్ల్యూజే - ఐజేయు రాష్ట్ర కమిటీ నిర్ణయం**

**రాష్ట్ర కమిటీలో జిల్లా అవార్డులు ప్రమోద్ గౌడ్, గంగదాసు కు అవకాశం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈనెల 29న చలో హైదరాబాద్ కార్యక్రమానికి టీయుడబ్ల్యూజే - ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్ర కార్యాలయం లో యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం అధ్యక్షుడు విరహత్ అలీ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పలు అంశాలపై చర్చించి తీర్మానించారు. ఈ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం కు సిఎం రేవంత్ రెడ్డి, ఐ అండ్ పిఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారన్నారు. ప్రతినెల యూనియన్ పత్రిక "భావస్వేచ్ఛ"ను తీసుకురావాలని నిర్ణయించారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులు అందరికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు, పక్క కట్టుదిట్టమైన నిబంధనలతో అక్రిడిటేశన్ కార్డుల జారీ కోసం ప్రభుత్వం నుంచి ఖచ్చితమైన హామీ తీసుకోవాలని నిర్ణయించారు. అదేవిధంగా పదవికాలం పూర్తి అయిన జిల్లా కమిటీలను డిసెంబర్ లోపు ఎన్నికలు నిర్వహించాలని, సకాలంలో సభ్యత్వం పూర్తి చేయాలని తీర్మానించారు. నిజామాబాద్ జిల్లా నుంచి మాఫీసియల్స్ రాష్ట్ర కమిటిలోకి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రమోద్ గౌడ్, రాష్ట్ర హెల్త్ కమిటీలోకి ఐజేయు సభ్యులు చింతల గంగాదాస్ కు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. మరో ఇద్దరికి రాష్ట్ర సబ్ కమిటీలోకి అవకాశం కల్పించాలని రాష్ట్ర కమిటీని కోరారు. జిల్లా నుంచి హైదరాబాద్ లో జరిగే ఆత్మీయ సమ్మేళన సభకు 200 మందిని తరలించాలని నిర్ణయించారు.

**పత్రిక స్వేచ్ఛను కాపాడాలి**

**మీడియా అకాడమీ చైర్మన్, ఐజేయు జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**

పత్రిక స్వేచ్ఛను ప్రతి జర్నలిస్టు కాపాడాలని, యూట్యూబ్ చానల్స్, స్మాల్ పెపర్స్ పై వస్తున్న విమర్శలను గుర్తించాలని అన్నారు. వాటి ప్రక్షాళనకు కృషి చేయాలని తెలిపారు. అలాగే యూ ట్యూబ్ చానెల్ లకు సైతం అక్రిడిటేశన్ కార్డులను ఇవ్వాలనే యోచనలో ఉన్నట్లు చెప్పారు. అందుకు తగిన విధంగా చర్యలు తీసుకునేందుకు కమిటీ వేసి పరిశీలన చేస్తున్నామని చెప్పారు. అక్రిడిటేశన్ కార్డుల జారీ కోసం నియమ నిబంధనలు తయారు చేసేందుకు కమిటీ వేస్తున్నామని, మరోసారి పాత కార్డుల సమయాన్ని పెంచుతున్నమని అన్నారు. జిల్లా కమిటీలు భాధ్యతాయుతంగా వ్యవహరించి ఇళ్ల స్థలాల కోసం మండల, నియోజక వర్గ, జిల్లా స్థాయిలో జాబితాలు సిద్ధం చేసి యూనియన్ తరుపున ప్రభుత్వానికి పంపాలని సూచించారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక ఇన్స్యూరెన్స్ పద్ధతిని చూడాలని రాష్ట్ర కమిటీకి సూచించారు. ప్రభుత్వం ఎలా ఉన్న యూనియన్ తన బాధ్యతను మార్చిపోవద్దని తెలిపారు. ప్రతి జిల్లా, నియోజక వర్గ స్థాయిలో ప్రతి ప్రెస్ మీట్ లలో జర్నలిస్టులు తమ సమస్యలను మంత్రులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రామ నారాయణ, డిప్యూటీ కార్యదర్శి రాములు, ఐజేయు నాయకులు అమర్, నాగునూరి శేఖర్, సత్యనారాయణ, జిల్లా అధ్యక్ష కార్యదర్ ఎడ్ల సంజీవ్, అరవింద్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విద్రోహ దినమే

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విద్రోహ దినమేనని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్, కోటగల్లీలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న మాట్లాడుతూ కమ్యూనిస్టు గెరిల్లా పోరాటం ఉన్నత దశకు చేరిన సందర్భంలో తెలంగాణాలో ఫ్యూడల్ నిజాం రజాకార్ల ఓటమి దశలో వున్న పరిస్థితిలో జమీందార్లు పల్లెలను విడిచి పట్టణాలకు పారిపోయిన నేపథ్యంలో, నిజాం ప్రభువుతో రాజీ చేసుకొని నెహ్రూ, పటేల్ సైన్యం తెలంగాణాపై మిలిటరీ యాక్షన్ జరిపిందన్నారు. నిజాం 3 రోజులలో లొంగిపోయి ఒప్పందం చేసుకుని, నజరానాలు, రాజ్ ప్రముఖ బిరుదు అందుకున్నాడన్నారు. పటేల్ సైన్యం తెలంగాణాలో కమ్యూనిస్టును వేటాడిందన్నారు. 3000 మంది గెరిల్లా పోరాట యోధులనూ, కష్టజీవులనూ పొట్టన పెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలాది ప్రజలను దారుణ హింసలకు గురి చేసిందని, కమ్యూనిస్టులు పంచిన లక్షలాది ఎకరాల భూమిని తిరిగి భూస్వాములకు ఇచ్చే కార్యక్రమం తీసుకుని, పారిపోయిన ఫ్యూడల్ జమీందార్లను తిరిగి పల్లెలలోకి తీసుకువచ్చిందన్నారు. ప్రజలు సాధించుకున్న విజయాలను, స్వేచ్ఛను ధ్వంసం చేసిందన్నారు. మొత్తంగా చూస్తే ఇది పరాజయ ముఖంలో వున్న నిజాం ప్రభువును రక్షించడం, తెలంగాణాలో కమ్యూనిస్టుల పట్టును ధ్వంసం చేయడం, ప్రజల పోరాటాన్ని, కమ్యూనిస్టు సాయుధ పోరాటాన్ని నెత్తుటేరుల్లో ముంచడం, 1948 సెప్టెంబర్ 17 పటేల్ పోలీస్ యాక్షన్ అసలు లక్ష్యమన్నారు. అందుకే సెప్టెంబర్ 17 తెలంగాణా సాయుధ పోరాటానికి, ప్రజల విజయాలకు విద్రోహం జరిగిన రోజనీ, ముమ్మాటికీ అది నిజాం, పటేల్, నెహ్రూ సైన్యం కూడబలుక్కుని విద్రోహం జరిపిన రోజనీ ఆరోపించారు. అందువల్ల తెలంగాణ ప్రజలు సెప్టెంబర్ 17ను తెలంగాణ సాయుధ పోరాటానికి విద్రోహం తలపెట్టిన రోజుగా జరపాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ తరపున ప్రజలను కోరుతున్నామన్నారు. ఈ సదస్సులో డివిజన్ సహాయ కార్యదర్శి సాయాగౌడ్, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, సి ఎల్ సి జిల్లా కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, నాయకులు, సాయిబాబా, లలిత, శివకుమార్, రాజేష్, రాజు, సాయరెడ్డి, గంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# గీతకార్మిక కుటుంబాలకు ప్రభుత్వం ఆసరాగా నిలవాలి



**మాజీ ఎమ్మెల్సీ వి.గంగాధర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రాష్ట్ర ప్రభుత్వం గీతకార్మిక పేద కుటుంబాలకు రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించి వారి కుటుంబాలకు ఆర్థికంగా ఆసరాగా నిలవాలని మాజీ ఎమ్మెల్సీ వీజిగౌడ్ అన్నారు. ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామ మాజీ సర్పంచ్ భర్త రవీందర్ గౌడ్ గత నెలలో బాబు జగ్జీవన్ రాం జయంతిన విగ్రహానికి ఆయన పూలమాలలు వేస్తుండగా ప్రమాదవషాత్తు కిందపడి రవీందర్ గౌడ్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.ఆసుపత్రిలో చికిత్స పొంది నడవలేని పరిస్థితిలో ఉన్న ఆయనను మాజీ ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్ సోమవారం పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.రవీందర్ గౌడ్ తొందరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...గీత కార్మికులకు లైసెన్సులు ఉన్నా లేకున్నా ప్రతి ఒక్క గీత కార్మికునికి లాభం చేకూర్చాలంటే రాష్ట్ర ప్రభుత్వం సుమారు 5 వందల కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించాలని కోరారు. గీత కార్మికులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. గీత కార్మికుల సాధక బాధకాలను రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులుగా నియామకమైన పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా నిధులు రాబట్టేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. గీత కార్మికులకు ఈత వనం కొరకు సుమారు 5ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలన్నారు.మొక్కలు పెరిగి పెద్దవైతే కార్మికులకు ఉపాధి లభిస్తుందని అన్నారు.రైతు భీమా తరహాలోనే గీతకార్మికులకు భీమాను ప్రభుత్వం అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అనేకమంది నిరుపేద గౌడ కులస్తులు ఉన్నందున వారి కుటుంబాలు ఆర్థికంగా బాగుపడాలంటే ప్రభుత్వం గీత కార్మికులను తక్షణమే ఆదుకోవాలని ఆయన అన్నారు. ఆయన వెంట ఎడపల్లి గ్రామగౌడ సంఘం అధ్యక్షులు నటరాజ్ గౌడ్, సురేష్ గౌడ్,రాజ గౌడ్, మధుసూదన్ గౌడ్, ఉత్తమ్ గౌడ్, శ్రీహరి గౌడ్, ఉత్తంగౌడ్, ఎల్లాగౌడ్ తదితరులున్నారు.

## తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ లో జిల్లా కార్యదర్శికి చోటు

**రాష్ట్ర సంఘ సంయుక్త కార్యదర్శిగా బోనగిరి శ్యామ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా నిజామాబాద్ జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న బోనగిరి శ్యామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర బాల్ బాడ్మింటన్ అసో సియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని కూకట్పల్లిలో సర్వసభ్య సమావేశం నిర్వహించిన అనంతరం నూతన కార్యవర్గాన్ని అనుకున్నారు. రామకృష్ణ రావు అధ్యక్షతన సమావేశమై తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్. ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ 2020-24 నివేదికను సమర్పించి కార్యవర్గాన్ని రద్దు చేస్తూ నూతన కార్యవర్గాన్ని 2024 - 2028 సంవత్సరాలకు ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు బాల్ బ్యాట్మెంటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ అడ్వైజర్ ఎం. శ్రీనివాసరావు,తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ పరిశీలకులుగా అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, తెలంగాణ బలంపిక్ సంఘం పరిశీలకులుగా సతీష్ గౌడ్ హాజరైనారు. బాల్ బ్యాట్మెంటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ పి. వెంకటరమణ, ఈ ఎన్నికలకు ఎన్నికలరిటర్నింగ్ అధికారిగా రోహిత్ అడ్వకేట్ వ్యవహరించారు. ఈ సర్వసభ్య సమావేశంలో వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.నూతన అధ్యక్షునిగా బంగారి స్వామి, ప్రధాన కార్యదర్శిగా వీ. వెంకటరమణ, కోశాధికారిగా ఎం. చిన్నయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దుర్గయ్య, రవీంద్ర వర్మ, శ్రీకాంత్ రెడ్డి, మని మాధవి, సురేష్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా, కమల్ కుమార్, రవీంద్ర కుమార్, బోనగిరి శ్యామ్ (నిజామాబాద్), స్వామి గౌడ్, తిరుపతి, కవిత ను ఎన్నుకున్నారు. తెలంగాణ బాల్ బ్యాట్మెంటన్ సంఘం సంయుక్త కార్యదర్శిగా నిజామాబాద్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్యామ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సంఘం అధ్యక్షుడు మానస గణేష్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రంజిత్, కిషోర్, కిషన్, రాజ్ కుమార్, కోశాధికారి రాజేశ్వర్, సంఘ సభ్యులు నాగేష్, కృష్ణమూర్తి, సురేష్, మాధురి భాగ్య వినోద్, శ్రీకాంత్, హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి రమణ,హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి సురేందర్, గట్టడి రాజేష్,వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. గంగాధర్, జక్క రాజేశ్వర్, ఎం. రాజేందర్, బి. నాగేష్, నరేంద్ర చారి, కే. నాగేష్, భూపతి, సంతోష్ ఠాగూర్, చిన్నయ్య, మధు, సడక్ నాగేష్ తదితరులు అభినందించే హర్షం వ్యక్తం చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 17-09-2024


## విగ్నేశ్వరుని మండప సన్నిధిలో కుంకుమార్చన



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

విగ్నేశ్వరుని మండప సన్నిధానం లో కుంకుమసర్చన, పూజారి జనార్ధన్ చేతులమీదుగా సోమవారం జరిపించారు. గణపతి సన్నిదానంలో ఈ కుంకుమార్చన గణేశుని అస్టోత్తర నామవలిచదువుతూ గౌరమ్మకు ముత్తైదువలచే కుంకుమార్చన చేయించారు.తొలిపూజారి గణేశునిసన్నిధిలో కుంకుమసర్చన చేస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని పూజారి తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఈ కుంకుమార్చన కార్యక్రమం ముతైదువల చేత జరిపిస్తామని యంగ్ స్టార్ యూత్ సభ్యులు తెలియసజేశారు. ఈ కార్యక్రమములో మహిళలతోపాటు యుంగ్ స్టార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జెసిఐ అలుమ్ని క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఇందూరు యువత కార్యాలయంలో జెసిఐ అలుమ్ని క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. జె సి ఐ అలుమ్ని క్లబ్ జోన్ చైర్మన్ జీవీఎం రాజు పంపిన సన్మాన పత్రలను అందజేసి శాలువాతో సత్కరించారు. ముఖ్య అతిథి నిజామాబాద్ 3 టౌన్ ఎస్సై మహేష్ హాజరై వారిని సన్మానిస్తూ ఉపాధ్యాయ వృత్తి విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో అలుమ్ని క్లబ్ ప్రాజెక్ట్ చైర్మన్ బంగారి వీర బ్రహ్మం, క్లబ్ మెంబర్ విజాయానంద్, జోన్ కో-ఆర్డినేటర్ నయాన్, పురుషోత్తం రెడ్డి, ఇందురు యువత వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం శోభాయాత్ర దృష్ట్యా ట్రాఫిక్ దారి మళ్లింపు

### అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచన



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

మంగళ, బుధవారం గణేష్ నిమజ్జనాలు ఉన్నందున బాసర గోదావరి బ్రిడ్జి పై నుంచి పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ కు అనుమతి లేదని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. నిజామాబాద్ నుంచి బాసర వైపు వెళ్లే వాహనాలు నవీపేట్ శివాజీ చౌక్ నుంచి కలియాపూర్, దండిగుట్ట, వీరన్న గుట్ట, రెంజల్ కమాన్ ఎక్స్ రోడ్, సాటపూర్ ఎక్స్ రోడ్, నీల, నీలా పేపర్ మిల్, కందకుర్తి బ్రిడ్జి మీదుగా ధర్మాబాద్ గుండా బిద్రెల్లి నుంచి బాసరకు వెళ్లాలని సూచించారు. అలాగే బాసర వైపు నుంచి నిజామాబాద్ వచ్చే వాహనాలు బిబ్రెల్లి నుంచి ధర్మాబాద్ మీదుగా కందకుర్తి, రెంజల్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్లాలని సూచించారు. మంగళవారం, బుధవారం రెండు రోజులు బాసర గోదావరి బ్రిడ్జి మీద గణేష్ నిమజ్జనాలు ఉన్నందున నిమజ్జనానికి వచ్చే గణేశుడితో పాటు కూడిన వాహనాలు మాత్రమే అనుమతించబడతాయని అన్నారు. అలాగే గణేష్ నిమజ్జనం అయిన తర్వాత నిమజ్జనం పూర్తి చేసుకున్న వాహనాలు నేరుగా బాసర మీదుగా బిదిరెల్లి నుంచి ధర్మాబాద్ మీదుగా కందకుర్తి వైపు నుంచి రెంజల్ మీదుగా నిజామాబాద్ చేరుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కోరారు. ప్రజలు, ప్రయాణికులు అందరూ ట్రాఫిక్ డైవర్షన్ పాటిస్తూ, గణేష్ నిమజ్జనోత్సవానికి సహకరించాలని కోరారు.

## గణనాథునికి కుంకుమ అర్చనలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం మంగల్ పాడ్ గ్రామంలోని శ్రీబాల రామ గణేష్ మండలి వారి ఆధ్వర్యంలో సోమవారం గణ నాథునికి ప్రత్యేక కుంకుమార్చన,పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గణేష్ మండపానికి భక్తులు ముఖ్యంగా మహిళలు చేరుకొని గణనాథునికి కుంకుమ అర్చ న,పూజలు నిర్వహించారు.మహిళలు పెద్ద సంఖ్యలో లంభోదరునికీ హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 17న బహుజన శ్రామిక జాతుల స్వయం గౌరవ రాజ్యాధికార సాధన దినోత్సవంగా జరుపుకోవాలి

### బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సెప్టెంబర్ 17 తెలంగాణ బహుజన శ్రామిక జాతుల సాయుధ ప్రతిఘటన పోరాటం రైతాంగ పోరాటమే కాదని, అది వృత్తి ఉత్పత్తి జాతులైన బహుజన శ్రామిక జాతుల స్వయం గౌరవ రాజ్యాధికార సాధన లక్ష్య సాధన పోరాటమని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగరంలో గల బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కార్యాలయం ఎదుట సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన నాలుగు వేల మంది బహుజన శ్రామిక గెరిల్లా యోధులను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీ బాంచన్ దొర నీ కాల్మొక్త అంటూ దీనంగా వంగి వంగి దండాలు పెట్టిన బహుజన శ్రామిక జాతులైన బిసి, ఎస్సీ, ఎస్టీ ప్రజలచే బందూకులను పట్టించి ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన తెలంగాణ బహుజన శ్రామిక కులాల, సమర నినాదపు సామ్యవాద ఎర్రజెండా అండతో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 1946 నుంచి 1951 వరకు జరిగిన మహత్తరమైన తెలంగాణ బహుజన శ్రామిక జాతుల సాయుధ ప్రతిఘటన పోరాటాన్ని, బహుజన శ్రామిక జాతుల స్వయం గౌరవ రాజ్యాధికార సాధన దినోత్సవంగా జరుపుకోవాలని దండి వెంకట్ పిలుపునిచ్చారు. 1930లోనే ఉత్పత్తి జాతులైన కుమ్మరి, కమ్మరి, వడ్డెర, విశ్వకర్మ, పద్మశాలి, గౌడ్, యాదవ్, ముదిరాజ్, గ్రామీణ ప్రాంత ప్రజా కళాకారులైన సంచార జాతులకు చెందిన తదితర బిసి వృత్తి కులాలు, మాదిగ, మాల వాటి ఉపకులాలచే ఆధిపత్య దోపిడి కులాలకు చెందిన భూస్వాముల ఎట్టిచాకితో మధ్యయుగాల నాటి దాష్టీకాలను భరించలేక ఉత్పత్తి జాతులైన బహుజన శ్రామిక జాతులు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిజాం నిరంకుశ ప్రభుత్వ రజాకార్లకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేస్తే, అజెండాగా ఉండాల్సిన నాటి ప్రధాని నెహ్రూ, కేంద్ర హోంమంత్రి పటేల్ నాయకత్వంలోని కేంద్ర సైన్యాలు నాలుగు వేల మంది బహుజన శ్రామిక జాతుల గెరిల్లా యోధుల హత్యలు చేశారని చెప్పారు. దాదాపు ముప్పై వేల మంది బహుజన శ్రామిక జాతుల మహిళలపై అత్యాచారాలు, నలభై వేలమంది కమ్యూనిస్టు ఉద్యమ అభిమానులను, కార్యకర్తలను నిర్బంధ కేంద్రాల్లో చిత్రహింసలు పెట్టారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని కేవలం సాయుధ రైతాంగం పోరాటంగానే చెప్పడమంటే చరిత్రను విస్మరించడమే అవుతుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తెలంగాణ సమాజంలోని 93% ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రకుల పేదలు పాల్గొన్నారని తెలిపారు.నిజాం నిరంకుశ పాలన వ్యతిరేక ఉద్యమంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఆధిపత్య కులాలైన పటేల్, పట్వారీ, దేశ్ ముఖ్ ల కులాధిపత్య దాష్టీకాలకు వ్యతిరేకంగా ప్రజలు ప్రతిఘటించారని చెప్పారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి మతోన్మాదానికి వాడుకోవాలని, ఉద్యమాన్ని రక్తపుటేరుల్లో ముంచి నిజాం కు రాజ్ ప్రముఖ్ బిరుదును ప్రదానం చేసిన కాంగ్రెస్ పార్టీకి సెప్టెంబర్ 17 గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ పోరాటాన్ని బహుజన శ్రామిక జాతుల స్వయం గౌరవ రాజ్యాధికార సాధన దినోత్సవంగా జరుపుకోవాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కమిటి పిలుపునిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ పి జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత, జిల్లా ఉపాధ్యక్షుడు సాయి కాంబ్లె, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి, ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి, నగర నాయకులు టి. రాజు, బహుజన శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఆశాబాయి, చంద్రా గౌడ్, గంగాధర్ వాగ్మారే, కేశవులు, శ్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుని కలిసిన జిల్లా నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నూతనంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా ఎన్నికైన యడవల్లి వెంకటస్వామిని హైదరాబాదులోని గాంధీభవన్ లో తెలంగాణ విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకులు కొమిర శ్రీశైలం, హరిలత, రాజేందర్, శ్రీకాంత్ లు మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ యూనివర్సిటీ, రాష్ట్రంలో ఉన్న, యూనివర్సిటీలో ఉన్న విద్యా వ్యవస్థ గురించి వివరించారు. అదేవిధంగా వైస్ ఛాన్సలర్లను కూడా త్వరగా నియమించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే విధంగా కృషి చేయాలని కోరారు. తాను సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

## ఎడపల్లి మండలంలో కొనసాగుతున్న గణేష్ నిమజ్జన శోభయాత్రలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



గణనాథుని నిమజ్జన శోభయాత్రలు సోమవారం సైతం కొనసాగాయి. ఎడపల్లి మండలంలో పలు గ్రామాల్లో మండపాల నిర్వాహకులు 9వ రోజు ఆదివారం నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేసుకోని శోభయాత్రలు ప్రారంభించారు.ఈమేరకు సోమవారం సైతం శోభయాత్రలు కొనసాగాయి. డిజే సౌండ్లతో యువకులు నృత్యాచేస్తూ వీధుల్లో గణేషుని శోభయాత్రలు కొనసాగించారు. ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండుగగా కొనసాగింది. గ్రామంలో గణేష్ శోభయాత్ర ప్రతి ఏటా వినూత్నంగా నిర్వహిస్తారు. ఈసారి మహారాష్ట్రలోని దెగ్లూరు ప్రాంతం నుండి భజన బృందాన్ని తీసుకువచ్చారు.60మంది యువతీ యువకులతో కూడిన ఈ బృందం పెద్దపెద్ద బ్యాండ్లతో చేసిన భజననృత్యాలు ఆకట్టుకుంది. బ్యాండు మేలాలతో శోభాయమనంగా శోభాయాత్ర కొనసాగింది.ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ముఖ్యంగా యువతులు బ్యాండ్ బృందంలో ఉండడంతో కొత్తదనాన్ని సంతరించుకుంది. అలాగే పెద్దఎత్తున గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సింగిల్ విండో చైర్మన్ నారాయణ, కృష్ణారావు,సత్యనారాయణ, బాబ్జి, పాపారావు, నరసింహారావు, వెంకట్ రావు, పెద్ద ఎత్తున మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటం ముమ్మాటికి కమ్యూనిస్టుల పోరాటమే

### బిజెపి హిందూ ముస్లింల మధ్య గొడవలకు ఆజ్యం పోయడం మానుకోవాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, ఎస్వీ రమ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ సాయుధ పోరాటం ముమ్మాటికి కమ్యూనిస్టుల పోరాటమేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, ఎస్వీ రమ్య అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్ట్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నందేవ్వాడ లో జిల్లా పార్టీ ఆఫీసులో సిపిఎం అఖిలభారత జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభలో నివాళులర్పించి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పెద్ది వెంకట రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యులు భోపాల్, ఎస్ వి రమ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని తెలంగాణ సాయుధ పోరాటాన్ని పనికి పుచ్చుకొని సిపిఎం జాతీయ కార్యదర్శిగా సీతారాం ఏచూరి ఎదిగిన తీరును అందరూ ఆదర్శంగా తీసుకొని ఐక్య ఉద్యమాలు నిర్వహించడమే ఆయనకు ఇచ్చిన నివాళి అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం నైజాం నవాబుకు, పెత్తందారులకు, దొరలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని. కానీ బిజెపి లాంటి పాలక పార్టీలు ముస్లిం రాజుకు హిందువులకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం బాధాకరం అని అన్నారు. చరిత్ర కలిగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ వక్రీకరించడం అంటే కన్నా తల్లి గుండెను విచ్చినపరచడమే అవుతుంది అని అవేదన వ్యక్తం చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో సైనిక చర్యను జరిపి హింసకాండను తెరలేపి 4 వేల కమ్యూనిస్టు కార్యకర్తలను చంపడం దారుణం అని అన్నారు. నైజాం సర్కార్, ఖాసిం రజ్వీ లను ఓడించి 3 వేల గ్రామాలను, లక్షల ఎకరాలను పంచిపెట్టిన చరిత్ర కమ్యూనిస్టుల తోనే సాధ్యం అయింది అని అన్నారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, షోయబుల్లాఖాన్, మొగ్ధం మొయినుద్దీన్, సుందరయ్య, రావి నారాయణరెడ్డి, ఏచూరి ఆశయాల బాటలో పయనించి భవిష్యత్తు పోరాటాలకు నాంది పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు నూర్జహాన్, శంకర్ గౌడ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాన్నేసాహెబ్, సుజాత, నాగేశ్వర్ రావ్, విఘ్నేష్, ఇవీల్ నారాయణ, కటారి రాములు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీతారామ కాల్వలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి



ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండల పరిధిలోని బుగ్గపాడు సీతారామ ప్రాజెక్టులో ప్రమాదవశాత్తు పడి ఇద్దరు విద్యార్థులు మరణించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మడిపల్లి శ్రీనివాసరావు కుమారుడు జితేంద్ర కుమార్ (10), పామర్తి కిషోర్ కుమారుడు శశాంక్ (10) మూడో తరగతి చదువుతున్నారు. సోమవారం పాఠశాలకు సెలవు దినం కావడంతో సమీపంలో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ కాలువను చూసేందుకు వెళ్లి కాలుజారి ప్రమాదవశాత్తూ అందులో పడి మరణించారు. రెండు కుటుంబాల ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతులిద్దరిదీ ఒకే గ్రామం కావడంతో విషాదఛాయలు నెలకొన్నాయి.

TIMES OF VARTHA (17-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/17/2024 6:38 AM Page 7





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
17-09-2024



# సైక్లింగ్ లీగ్ రోడ్ ఈవెంట్‌లో రాకింగ్ స్టార్స్ కర్ణాటక

**అత్యధిక మెడల్స్ కర్ణాటక సైక్లిస్టులకే**

**ముఖ్యఅతిథిగా హాజరై మెడల్స్ బహూకరించిన మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్, అదిలాబాద్ ఆర్డీవో వినోద్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్









కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఉమెన్ సైక్లిస్టులు సత్తాను చాటారు. ఖేలో ఇండియా సౌత్ జోన్ విమెన్ సైక్లింగ్ పోటీలలో కర్ణాటక మహిళా బృందం తమందైన శైలిలో మార్క్ వేసుకుంది. అప్పటికే అందరి నోట కర్ణాటక మాట మోగుతున్న విధంగానే పతకాల పంటను పండిస్తూ విజయ ఢంకా మోగించారు. నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ జోన్ ఉమెన్ సైక్లింగ్ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, అండమాన్ రాష్ట్రాల నుంచి సుమారు 250 మందికి పైగా సైక్లిస్టులు ఇందులో ప్రాతినిధ్యం వహించారు. కంటేశ్వర్ నుంచి మాధవ నగర్ కు వెళ్లే బైపాస్ రోడ్డులో నిర్వహించిన ఈ పోటీల అనంతరం ఉమెన్స్ కాలేజ్ లో గల ఆడిటోరియంలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్, నిజామాబాద్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావు నేతృత్వంలో ఈ పోటీలు జరిగాయి. ఇందులో భాగంగా నిర్వహించిన సబ్ జూనియర్ బాలికలు, జూనియర్ మహిళలు, ఎలైట్ మహిళలు తమదైన శైలిలో చెత్తను చాటారు. టైం ట్రయల్ ఈవెంట్లోనే కాకుండా మాస్ స్టార్ట్ లోను అదరగొట్టేశారు. దీంతో మొత్తం కర్ణాటక రాష్ట్రానికి మొత్తం 18 మెడల్స్ తమ ఖాతాలో నమోదయ్యాయి. అంటే అక్కడ నిర్వహించిన సౌత్ జోన్ స్థాయి మొత్తంలోనూ కర్ణాటక బాలికలు, మహిళల బృందం మెడల్స్ సాధించడంలో క్లీన్ స్వీట్ చేసేసింది. ఇందులో గెలుపొందిన విజేతలలో మొదటి స్థానం సాధించిన విజేతకు రూ.10వేలు, రెండవ స్థానం సాధించిన విజేతకు రూ.6వేలు, మూడవ స్థానంలో నిలిచిన విజేతకు రూ. 4వేల నగదు, మెడల్ బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మంద మకరంద్ చేతుల మీదుగా మెడల్స్, నగదు అందజేశారు. అదేవిధంగా ఆర్డినరీ సైకిల్ లో ప్రాతినిధ్యం వహించిన వారిని సైతం ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన మొదటి మూడు స్థానాల విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

**సైక్లింగ్ సాధన ఆరోగ్య సూత్రంగా పాటించాలి**

**సౌత్ ఇండియా స్థాయి పోటీలు నిర్వహించడం ప్రశంసనీయం**

**మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మంద మకరంద్**

ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మంద మకరంద్ మాట్లాడుతూ సైక్లింగ్ క్రీడ వల్ల ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉ ంటుందన్నారు. తాను కూడా సైక్లింగ్ సాధన చేస్తానని సైక్లింగ్ పై ఆయనకు ఉన్న అనుభవాన్ని ప్రస్తావించి మాట్లాడారు. నిజామాబాద్ నగరంలో ఇలాంటి సౌత్ జోన్ స్థాయి క్రీడలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఇలాంటివి మరిన్ని పోటీలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ ను బహుకరించారు. అంతకుముందు విశిష్ట అతిథిగా హాజరైన ఆదిలాబాద్ ఆర్డిఓ టి. వినోద్ కుమార్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని గెలుపొందిన క్రీడాకారులు శుభాకాంక్షలు చెబుతూ ఓటమి చెందిన వారు భవిష్యత్తులో మరింత కృషి చేయాలన్నారు. ఇంత పెద్ద పోటీలు నిర్వహించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘము అధ్యక్షుడు ఈగ సంజీవ్ రెడ్డి, రాష్ట్ర సైక్లింగ్ సంఘము కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావ్, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ సువేదర్, టీ. సూర్య ప్రకాష్, పీ. నర్సింగ్ రావ్, సైక్లింగ్ ఫెడర్షన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ మాక్స్వెల్ ట్రెవర్, రాష్ట్ర కోశాధికారి వేంకట నర్సయ్య, సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సభ్యుడు ఎం. కె. పాషా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ ఆకుల రాము, వివిధ రాష్ట్రాల కార్యదర్శులు, సైక్లింగ్ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగ ఛాంపియన్షిప్‌లో జిల్లా సాధకుల ప్రతిభ

**ఉత్తమ ప్రతిభతో మెరుగైన గోల్డ్ మెడల్స్**

**గోల్డ్ మెడల్ సాధించిన సాధకులు జాతీయ స్థాయికి ఎంపిక**

**విజేతలను ప్రశంసించిన అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఐశ్వర్య, గంగాధర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగాసన ఛాంపియన్షిప్లో నిజామాబాద్ జిల్లా సాధకులు మెరుగైన పథకాలతో రాణించారు. సరూర్నగర్ హైదరాబాద్ లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఇండోర్ స్టేడియంలో ఇటీవల జరిగిన 11వ ఇంటర్ డిస్ట్రిక్ట్ యోగాసనా స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ లో జిల్లా తరఫున 32 మంది యోగ సాధకులు ఇందులో పాల్గొన్నారు. ఈ పోటీలలో 8 నుంచి 10 ఏళ్లలోపు బాలుర విభాగంలో అన్షుల్ గోల్డ్ మెడల్, 8 నుంచి 10 ఏళ్లలోపు బాలికల విభాగంలో పి. దీక్షిత, 16 నుంచి 18 ఏళ్లలోపు అమ్మాయిల విభాగంలో కే. శ్రీనిధి, 45 ఏళ్ళ పైబడిన పురుషుల విభాగంలో ఆర్. రఘు బ్రాంజ్ మెడల్, 12 నుంచి 14 ఏళ్లలోపు బాలికల విభాగంలో డి. స్మైత్రికా చారి 4వ స్థానం, 14 నుంచి 16 ఏళ్లలోపు బాలుర విభాగంలో బి. వర్షిత్ 6వ స్థానంలో నిలిచారు. ఈ గెలుపొందిన యోగ సాధకులను యోగా సంఘం ప్రతినిధి ఐశ్వర్య కాలే, ప్రధాన కార్యదర్శి గంగాధర్, యోగ సంఘం సభ్యులు అభినందించే హర్షం వ్యక్తం చేశారు. వీరు అక్టోబర్ 24 నుంచి 28న హిమాచల్ ప్రదేశ్ లో జరిగే 48వ జాతీయస్థాయి యోగాసన పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చాలి

**డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



గ్రామీణ మహిళలను మహిళా శక్తి పథకంలో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుటకు వివోఏలు కృషి చేయాలని డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య సూచించారు. సోమవారం మండలంలోని ఇల్లందలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ క్షేత్రస్థాయి సిబ్బందికి ఇందిరా మహిళాశక్తి పథకం అమలుపై క్లస్టర్ లెవెల్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడుతూ.... మహిళా సంఘం సభ్యులు బ్యాంక్, స్త్రీ నిధి లేదా సామాజిక పెట్టుబడి నిధుల ద్వారా పొందిన రుణాలతో గ్రామీణ మహిళలందరినీ మహిళా శక్తి పథకంలో ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయించి, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని తెలిపారు. అంతేకాకుండా ఈనెల 17 నుండి అక్టోబర్ 1వరకు ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛత హి సేవ 2024 పక్షోత్సవాలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయుట కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఇల్లంద పంచాయతీ సెక్రెటరీ రామారావు, వివో ప్రతినిధులు భవాని, వివోఏలు కత్తి స్రవంతి, తక్కలపల్లి శోభ, పద్మ, ఆకుల స్రవంతి, రమా, జి.పి.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి స్ఫూర్తితోనే జర్నలిస్టు ప్రొఫెషన్‌లో తనయుడు కిషోర్ గౌడ్

**తండ్రి అంజా గౌడ్ స్మృతిలో నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం**

**మాజీ న్యాయమూర్తి భరత్ నగేష్ గౌడ్ ప్రశంసలు**

**ఘనంగా జర్నలిస్టు అంజా గౌడ్ ఆరవ వర్ధంతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ సీనియర్ జర్నలిస్టు అంజాగౌడ్ తనయుడు కిషోర్ గౌడ్ తండ్రి స్ఫూర్తితో జర్నలిజం వృత్తినే ప్రొఫెషన్ గా తీసుకోవడం ప్రశంసనీయమని, జర్నలిజం వృత్తితోపాటు సమాజ సేవలో అంజా గౌడ్ చేసిన సేవలు మరువలేనివని మాజీ న్యాయమూర్తి భరత్ నగేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మారుతినగర్ లో స్నేహ సొసైటీలో అంజాగౌడ్ 6వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్నేహ సొసైటీలోని వికలాంగ, మానసిక విద్యార్థులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా నగరంలోని వలస కూలీలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ న్యాయమూర్తి భరత్ నగేష్ మాట్లాడుతూ.. అంజా గౌడ్ జర్నలిజంలో గ్రామీణ స్థాయి రిపోర్ట్ నుంచి జిల్లా స్థాయి రిపోర్టర్ గా ఎదిగారన్నారు. ఎన్నో అవినీతి, అక్రమాలను వెలికి తీసి తన వంతు సమాజానికి సేవ చేశారన్నారు. పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువెళ్లడానికి నిత్యం కృషి చేశారన్నారు. తండ్రి బాటలోనే తనయుడు కిషోర్ గౌడ్ జర్నలిస్టు వృత్తిని ఎంచుకొని అందులోనే కొనసాగడంతో పాటు తండ్రి చూపిన మార్గంలో సమాజసేవ కోసం పాటుపడడం ఈ తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, మజ్నూర్, యువజన నాయకులు బిలేందర్ సింగ్, విజయ్ కుమార్, నరేందర్ గౌడ్, సాయి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జూనియర్ బేస్ బాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్న జిల్లా బాలికలు



రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ సాధించిన బాలికల జట్టు



తృతీయ స్థానం దక్కించుకున్న జిల్లా బాలుర జట్టు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా బాలికలు తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్బాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు. పోరాడి ఓడిన బాలుర జట్టు మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఈనెల 14 నుంచి 16 వరకు నిర్మల్ జిల్లాలోని ఎన్టీఆర్ స్టేడియం జరిగిన 5వ రాష్ట్ర జూనియర్ బెస్ బాల్ ఛాంపియన్షిప్ లో ఫైనల్ మ్యాచ్ లో నిజామాబాద్ బాలికల జట్టు నల్గొండ జట్టు పై 11- 0 పరుగుల తేడాతో ఏకపక్షవిజయం సాధించి తెలంగాణ రాష్ట్ర బేస్ బాల్ ఛాంపియన్షిప్ ను సొంతం చేసుకున్నారు. అదేవిధంగా బాలుర విభాగంలో తృతీయ స్థానం కోసం నిజామాబాద్ వర్సెస్ వరంగల్ జట్లు తలపడగా ఇందులో నిజామాబాద్ జట్టు 2 - 1 పరుగుల తేడాతో విజయం సాధించి తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగన్నగారి మధుసూదన్ రెడ్డి సొప్పరి వినోద్ గుజరాలను అభినందించారు. ఈ టోర్నమెంట్ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ చైర్మన్ ఈశ్వర్, ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర బేస్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్వేత చేతుల మీదుగా ఛాంపియన్షిప్ ట్రోఫీలను అనుకున్నారు. ఇందులో భాగంగా ఛాంపియన్షిప్ సాధించిన జట్టు సభ్యులైన క్రీడాకారులను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా సాఫ్ట్ బాల్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ అభినందించారు. జిల్లా జట్టు కోచ్ మేనేజర్లు గా మర్కంటి గంగా మోహన్, ఈ. నరేష్, బి. మౌనిక, నల్లూరి లతా, గంగాధర్, సంతోష్ వ్యవహరించారు.

## రేషన్‌కార్డులకు అక్టోబర్‌లో దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)..

ఉండాలని , అదే విధంగా పొలం నీటిపారుదల కింద అయితే 3.5ఎకరాలు, వర్షాధారంగా అయితే 7.5ఎకరాలు లోపు ఉం డాలని , ఈ నిబంధనలను పరిశీలన చేస్తున్నట్టు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.



**స్మార్ట్ కార్డుగా రేషన్ కార్డు, హెల్త్ కార్డు**

తెల్ల రేషన్ కార్డులకు ఎవరు అర్హులు అనే విషయంపై త్వ రలో మరో మారు జరగబోయే మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో నిర్ణయిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఎలా ఉండాలన్న అంశంపై అభిప్రాయాలు తెలపాలని కోరుతూ రాజకీయ పార్టీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇప్పటికే లేఖలు రాశామని తెలిపారు. ఇప్పటి వరకు 16 మంది ప్రజాప్రనిధులు తమ విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని మంత్రి పొంగులేటి వివరించారు. వారి నుంచి వచ్చిన సహేతుకమైన సూచనలు, సలహాలపై కూడా ఈ భేటీలో చర్చించామని అన్నారు. ప్రధాన విపక్ష బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఇచ్చే సూచనల విషయంలో తాము ఎలాంటి భేషజాలకు పోకుండా వాటిని కూడా పరిగణలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు, హెల్త్ కార్డు రెండూ కూడా స్మార్ట్ కార్డులు జారీ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పొంగులేటి పేర్కొన్నారు.

## నేడు గంగ ఒడిలోకి గణపయ్య

(మొదటి పేజీ తరువాయి)..

6 గంటల నుంచి బుధవారం రాత్రి 11 గంటల వరకు భారీ వాహనాల ను, ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను కూడా నగరంలోని అనుమతించరు. నిమజ్జన సమయంలో నగర వ్యా ప్తంగా పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మొ త్తం 67 డైవర్షన్ పాయింట్లు ఏర్పాటు చేశారు. ప్ర జలంతా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వినియోగిస్తే నిమజ్జనం ప్ర శాంతంగా వీక్షించవచ్చని పోలీసు ఉన్నతాధికారు లు సూచించారు. అత్యవసర సమయాల్లో ట్రాఫిక్ హె ల్ప్ లైన్ నంబర్లు 9010203626, 8712660600, 040-27852482 కి ఫోన్ చేయొచ్చని తెలిపారు.

**గ్రేటర్ ఏర్పాట్లు**

మొత్తం 15 వేల మంది జీహెచ్ఎంసీ సిబ్బంది మూడు షిఫ్టుల్లో గణేష్ నిమజ్జనంలో పాల్గొంటారు. నగర పరిధిలో 468 క్రేన్స్, హుస్సేన్ సాగర్ వద్దనే 38 క్రేన్స్ ఏర్పాటు చేశారు. నేటి నుంచి మూడు రోజుల పాటు జీహెచ్ఎంసీ సిబ్బంది విధుల్లో ఉంటారు. 160 గణేష్ టీమ్స్ పనిచేయనున్నాయి. హైదరాబాద్ వ్యాప్తంగా 10 కంట్రోల్ రూమ్‌లు, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూం ఉంటుంది. నిమజ్జనం మరుసటి రోజు అదనంగా మరో 500 మంది సిబ్బంది పనిచేస్తారు. నగరంలో 73 వినాయక పాండ్స్ అందుబాటులోకి తీసుకొచ్చారు. మూడు రోజులపాటు జీహెచ్ఎంసీ సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.

**మంత్రి పరిశీలన**

నేడు గణేష్ నిమజ్జనం సంధ్బంగా జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మిలు లుంబిని పార్క్ నుంచి బోట్ లో వెళ్లి ఖైరతాబాద్ వినాయకుడు నిమర్జనం ఏర్పాట్లు దగ్గర ఉండి పరిశీలించనున్నారు..